STV SAMAYAM

www.epapersamayam.com

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 321 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 1 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## ధర్మస్థలిలో అవశేషాల గుర్తింపు

03

- పారిశుద్ధ్య కార్మికుడు చూపిన చోట తవ్వకాలు
- బయటపడిన తొలి ఆధారం

కర్ణాటకలోని 'ధర్మస్థల' కేసులో కీలక ముందడుగు పడింది. పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు.

## ప్రభుత్వానికి కాళేశ్వరం నివేదిక

02


- నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శికి అందజేత
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ





## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు

- ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసీఐసీఐ? 04




## పార్టీ ఫిరాయింపులపై

# స్పీకరే ఫైనల్

### 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే



- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కేసులో సుప్రీం తీర్పు

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత న్యాయస్థానమే వేటు వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను దేశ అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో పెట్టుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది.

**న్యూఢిల్లీ, జూలై 31:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు

మిగతా 4 లో

## నిపుణులతో చర్చించి నిర్ణయం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

02



## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

- ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

02

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ



02

## 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం
- అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



**అమరావతి, మహానగర్ :** ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున

మిగతా 5 లో

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

- ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్
- లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి



02

## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

### హెచ్చరించిన తితిదే అధికారులు

**తిరుమల, మహానగర్:** రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం

మిగతా 5 లో



# బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం
- బీసీ సంఘాల భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

03





## జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత

- ఆంక్షలు ఉల్లంఘించిన వైకాపా శ్రేణులు
- లాఠీచార్జ్ చేశారంటూ రోడ్డుపై ప్రసన్న బైఠాయింపు

05

## సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రీం
మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం

05







# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

## ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

**హైదరాబాద్, జూలై 31:** తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

## ప్రభుత్వానికి నోటీసులు జారీ

**హైదరాబాద్, జూలై 31:** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్టను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# విజయ్ దేవరకొండ కేసు విచారణ

## తీర్పును వాయిదా వేసిన హైకోర్టు


**హైదరాబాద్, జూలై 31:** సినీ హీరో విజయ్ దేవరకొండ దాఖలు చేసిన ఫిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ పై తీర్పు వాయిదా వేసింది. గతంలో విజయ్ దేవరకొండ ఓ మూవీ ఈవెంట్‌లో గిరిజనులను కించపరిచేలా, వారి ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ గిరిజన సంఘాల నాయకులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని విజయ్ దేవరకొండ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు విజయ్ తరఫు న్యాయవాది కోర్టులో ఇవాళ తన వాదనలు వినిపించారు. విజయ్ వ్యాఖ్యలు చేసిన రెండు నెలలు తరువాత గిరిజన నాయకులు ఫిర్యాదు చేశారని, ఇందులో దురుద్దేశం ఉందని ఆయన కోర్టుకు తెలిపారు. విజయ్ దేవరకొండ సామాజిక మాధ్యమాల్లో క్షమాపణ కూడా చెప్పారని హైకోర్టుకు వివరించారు. అయితే సోషల్ మీడియాలో చెప్పిన క్షమాపణలు పరిగణలోకి తీసుకోకూడదని ప్రతివాదుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరువురి వాదనలు ముగియడంతో హైకోర్ట్ తీర్పును వాయిదా వేసింది.

# సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

## రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్, జూలై 31:** సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# మంచిరేవులలో చిక్కిన చిరుత



**హైదరాబాద్, జూలై 31:** గత 12 రోజులుగా అధికారులకు కంటి మీద కునుకులేకుండా చేసిన చిరుతపులి ఎట్టకేలకు చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత పడిందని అధికారులు ప్రకటించారు. దీనిని నల్లమల్ల అడవిలో వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. నగర శివారులో గత రెండు వారాలుగా చిరుత సంచారం జనాలను భయాందోళనకు గురి చేస్తూ వచ్చింది. మృగవని పార్క్ గ్రేహౌండ్స్ పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీనిని బంధించేందుకు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు- చేశారు అధికారుల. అయినా అది చిక్కకుండా అధికారులను ముప్పు తిప్పలు పెట్టింది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకోటిక్ పార్క్‌లో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత చిక్కింది. దీనిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

# నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



**హైదరాబాద్, జూలై 31:** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంచ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# స్పీకర్‌కు సూచనలు మాత్రమే..

## గతంలో ఫిరాయింపులను మరచిన బిఆర్ఎస్ : అద్దంకి

**హైదరాబాద్, జూలై 31:** ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. దీనిపై ఎవరికి వారు వక్ర భాష్యాలు చెబుతున్నారని అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. గతంలో వారు చేసిన ఫిరాయింపుల గురించి మాట్లాడాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ముందు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను తమ పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. అధికారంలో ఉన్న పదేళ్లు వారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది వారే. సీఎల్పీ నేతగా ఒక దళిత నేత ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కేసీఆర్ ప్రయత్నించారు. మేం ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం అన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడి సమర్థించుకోవడం బిఆర్ఎస్ నేతలకే దక్కిందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఉన్నా అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై మేం కోర్టుకు వెళ్లాలా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాంఅని అద్దంకి దయాకర్ అన్నారు. ఇలాంటి వారు చట్టాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

# అభివృద్ధి కోసమే ఫిరాయించా: తెల్లం



**భద్రాచలం, జూలై 31:** భారత రాష్ట్ర సమితినుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు తీర్పును శిరసా వహిస్తానని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు అన్నారు. కోర్టు తీర్పులపై తమకు గౌరవం ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా భద్రాచలం అభివృద్ధి కోసమే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లానని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న ఆయన.. ఒకవేళ ఉపఎన్నికలు వచ్చినా మళ్లీ గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి తనకు ముఖ్యమని అన్నారు. వెనకబడ్డ భద్రాచలం విషయంలో తాను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.

# దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

## ట్రంప్ సుంకాలపై పీయూష్ గోయల్

## లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ, జూలై 31:** దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు- ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు- స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

# రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

మొదటి పేజీ తరువాయి

న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు- సమాచారం.



# ప్రభుత్వానికి కాళేశ్వరం నివేదిక సమర్పణ



**హైదరాబాద్,జూల్కె31 :** కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జుల్కె ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# ధర్మస్థలి మిస్టరీ.. అవశేషాల గుర్తింపు

**పారిశుధ్య కార్మికుడు చూపిన చోట తవ్వకాలు**

**బయటపడిన తొలి ఆధారం**



**బెంగళూరు,జూలై31 :** కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానస్పద మరణాల మిస్టరీపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడిరది. శ్రీక్షేత్ర సవిరీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పటి పారిశుధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టింది. ఇందులో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పారిశుద్ధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత సోమవారం నుంచి సిట్ అధికారులు.. అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృత దేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఆరో ప్రాంతంలో మానవ అవశేషాలు బయటపడ్డాయి. వాటిని ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యాబ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాతే వాటి గురించి వివరాలు తెలుస్తాయని సిట్ అధికారులు చెబుతున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం.లో ఇటీవల మిస్టరీ మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నట్లు పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతంలోకి వెళ్లిపోయామని ఆ వ్యక్తి చెప్పినట్లు సమాచారం. మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలను సిట్ అధికారులు అడిగి అతడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



**కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం**

**బీసీ సంఘాల భేటీలో ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జూలై 31:** ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన డిక్లరేషన్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ రిజర్వేషన్లు పెంచడంతోపాటు రాష్ట్ర బడ్జెట్ లోని ధులు పెంచి బీసీ సబ్ ప్లాన్ తీసు కువచ్చే దిశగా ఆలోచిస్తున్నామని, బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని బీసీ ప్రతినిధుల బృందం మహాత్మ జ్యోతిబాపూలే భవన్ లో భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీ డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20 000 కోట్లు కేటాయించాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోని బీసీలకు కూడా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ తీ సుకురావాలని, గత నాలుగు సంవ త్సరాలుగా ఉన్న బీసీ విద్యార్థుల ఫీజుల బకాయిలను తక్షణమే చె ల్లించాలని హైదరాబాదులో ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనే విధంగా మహాత్మ జ్యోతిబాపూలే నాలెడ్జ సెం టర్ ను ఏర్పాటు చేయాలని, పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ల సంఖ్యను పెం చాలని, ప్రభుత్వ కాంట్రాక్టులలో బీ సీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉ ప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడంతోపాటు బీసీలకు నిధుల కేటాయింపులలో కూడాఅన్యాయం జరగకుండా చూస్తామని, బీసీ సప్లై కూడా సరైనటువంటి సమయంలో తీసుకు వస్తామని, హైదరాబాదులో మాత్మ జ్యోతిబాపూలే నాలెడ్జ్ సెం టర్ ఏర్పాటుకు సానుకూలంగా ఉ న్నామని ఆయన అన్నారు. బీసీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కమి టీ మెంట్ తో పనిచేస్తుందని ఇందు లో ఎవరికి ఎలాంటి సందేహాలను లేవని, బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్ర భుత్వం అహర్నిశలు పనిచేస్తుందని ఆయన తెలిపారు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు దశలవారీగా చెల్లిస్తామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలను తీసుకుంటుందని భట్టి హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కా ర్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీని వాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటి కొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకూర్మ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బిమని మంజరి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి రమ, బి సి మేధావుల వేదిక నాయకులు ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ శ్రీని వాస్, బీసీ నేతలు రావులకు నరేష్ ప్రజాపతి, జాజుల లింగం గౌడ్, వే ముల నాదం గౌడ్, పానుగంటి విజ య్, జి నాగరాజు గౌడ్, సత్యం గౌ డ్, ఇంద్రమ్ రజక, గౌతమ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అడుగు ప్రజల కోసమే..



- ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు చొరవ
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి
- మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, జూలై 31:** మా ప్రజా ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ.1.5 కోట్లతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కార్పొరేషన్ (టీజీఐఐసీ) అత్యాధునిక వసతులతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్‌కు ప్రతిరోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. వేచి చూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికొచ్చింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఎక్కడెక్కడె ఏం అవసరమో గుర్తించి అందుకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయింటింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొచ్చాం. కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేం దుకు మా ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఇది నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'తెలంగాణ, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధి తో కృషి చేస్తోంది. ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి, మన ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకు జరుగుతున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు హైదరాబాద్ నిలయంగా ఉంది. ఈ ఏడాది ఒక్క జనవరిలోనే అమెరికా కంపెనీలు మన రాష్ట్రంలో రూ.31,5 00 కోట్ల పెట్టుబడులను పెట్టాయి. ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి' అని చెప్పారు. ఈ కొత్త వెయిటింగ్ ఏరియా ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలు కేవలం వ్యాపారానికే పరిమితం కా కుండా ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ తీర్పును స్వాగతించిన తెలంగాణ బీజేపీ

**హైదరాబాద్, జూలై 31:** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీజేపీ స్వాగతించింది. ఈ తీర్పను తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామ మన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించా యని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పంది స్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

# తీర్పును స్వాగతించిన కేటీఆర్

**3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య**



**హైదరాబాద్, జూలై 31:** 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్ఠం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

# మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

**సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న**



**హైదరాబాద్, జూలై 31:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

# సీఎంకు బిగ్ రిలీఫ్

**రెండు కేసులు కొట్టేసిన ప్రజాప్రతినిధుల కోర్టు**



**హైదరాబాద్, జూలై 31 :** సీఎం రేవంత్‌రెడ్డికి భారీ ఊరట లభించింది. ఆయనపై ఉన్న రెండు కేసులను ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసింది. నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్, కొం కొడిపల్లి పీఎస్‌లో నమోదైన కేసులను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో 2021లో కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలు, నిరసనల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ ర్యాలీలు నిర్వహించగా, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారని, అనుమతులు లేకుండా బహిరంగ సభలు నిర్వహించారని ఫిర్యాదులు అందాయి. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 26న నాంపల్లి ప్రజాప్రతి నిధుల కోర్టులో సీఎం రేవంత్ నేరుగా విచారణకు హాజరయ్యారు. ప్రభుత్వ వాదనలతో పాటు రేవంత్ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం కోర్టు కేసు తీర్పును ఇవాళికి వాయిదా వేసింది. గురువారం తగిన ఆధారాలు సమర్పించడంతో రెండు కేసులను న్యాయస్థానం కొట్టివేసింది.

## సంపాదకీయం



# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యవతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు– కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు– పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు– వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు

## ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసీఐసీఐ?




**న్యూఢిల్లీ, జూలై 31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ, ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్‌పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు– సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు– నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు– ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు– సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు




**న్యూఢిల్లీ, జూలై 31:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

# తిరుమలలో రీల్స్ చేస్తే చర్యలు


## హెచ్చరించిన టిటిడి అధికారులు



**తిరుమల, జూలై 31:** రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

## కేంద్రంపై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూలై 31:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు– ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రెడ్ బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

మొదటి పేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని



ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు-న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటి-కై-నా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత

**నెల్లూరు:** వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వందల మందితో తన నివాసానికి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ప్రయత్నించారు. పరిస్థితి అదుపుతప్పే అవకాశం ఉండటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. వైసీపీ శ్రేణులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసులతో వాగ్వాదానికి దిగారు ప్రసన్న కుమార్ రెడ్డి. మహిళా డీఎస్పీ సింధుపై సైతం దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు.. లాఠీలు చుపుతూ వైసీపీ మూకలను తరిమేశారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. ఆర్ అండ్ బీ బంగ్లా దగ్గర రోడ్డుపై బైఠాయించారు. తమ అనుచరులందరినీ రమ్మంటూ ఫోన్లలో సందేశాలు పంపించారు. భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు.. రప్పా రప్పా అంటూ భయానకంగా నినాదాలు చేశారు. దీంతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గందరగోళం, ఉద్రిక్తత నెలకొంది. ఆర్ అండ్ బి గెస్ట్



హౌస్ వద్ద ట్రాఫిక్‌కి ఆటంకం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అలర్ట్ అయిన పోలీసులు.. పలు చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. మరోవైపు రోడ్డు ప్రయాణంలో జగన్ ఎక్కడంటే అక్కడే కాన్వాయ్ ఆపుతూ అభివాదాలు చేసుకుంటూ వెళ్లారు. శ్రీనివాసులరెడ్డి బొమ్మ సెంటర్ వద్ద జగన్‌ను చూసేందుకు వైసీపీ శ్రేణులు పోలీసులను నెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. కాగా, పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైఎస్ జగన్ గురువారం నాడు ములాఖత్ అయ్యారు. జైలు నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై తీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడైన ప్రసన్నకుమార్ రెడ్డిని జగన్ పరామర్శించారు. ఇదిలాఉంటే.. జగన్ రాక సందర్భంగా భారీగా జనసమీకరణ చేశారు వైసీపీ నేతలు.

## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు-తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ



నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు-కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కొస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

## 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం



మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

**హైదరాబాద్ :** సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ప్లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్‌కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

## పరామర్శలా.. బల ప్రదర్శనలా?

మొదటి పేజీ తరువాయి

అన్నారు. ఓ మాజీ సిఎంకు ఇది తెలియదా అని అన్నారు. జైళ్ల యాత్ర పేరుతో మాజీ సీఎం జగన్ విచిత్ర వేషాలు వేస్తున్నారని వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళలను ఎవరైనా కించపరిస్తే వారిని ప్రోత్సహిస్తామనే జగన్ ధోరణి సీఎంగా ఉన్నప్పుడు మారలేదని.. ఇప్పుడూ పోలేదని విమర్శించారు. చెల్లి వరుసయ్యే మహిళా నేతపై వ్యక్తిత్వ హననం చేసిన వారికి జగన్ మద్దతు పలకటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నెల్లూరులో జగన్ పర్యటనపై మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను కోర్టులు తప్పుపట్టాయి. సభ్య సమాజం ఛీకొడుతుంటే జగన్ ఒక్కరే వారికి మద్దతిస్తున్నారని అన్నారు. ఇలా ప్రజలకు ఏం



సందేశం ఇవ్వబోతు న్నారని ప్రశ్నించారు. ఇదేనా జగన్ సిఎంగా చేసిన పాలన అన్నారు. రాజకీయంగా ప్రశాంతిరెడ్డిని ఎదుర్కోలేక చవకబారు వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి జగన్ పరామర్శ సిగ్గుచేటన్నారు.. ఆస్తి పంపకాల విషయంలో తల్లీచెల్లిపై కోర్టులో గెలిచానని వీరంగం చేసే వ్యక్తిని జగన్‌లోనే చూశా. జగన్ చేసేది పరామర్శలా? బల ప్రదర్శనలా? పరామర్శల పేరుతో బలప్రదర్శనలు చేస్తే పోలీసులు అనుమతులు ఇవ్వాలా? జగన్ నెల్లూరు పర్యటనలో ఫేక్ విజువల్స్ ప్రసారం చేశారు. లేని జనాల్ని చూపించటానికి బంగారుపాళ్యం విజువల్స్‌ను నెల్లూరు పర్యటనగా చూపించారు. విశ్వసనీయత, పత్రికా విలువల గురించి గొప్పగా లెక్చర్లు ఇచ్చిన భారతీరెడ్డి ఈ ఫేక్ వీడియోలపై ఏం సమాధానం చెప్తారని మంత్రి అని ప్రశ్నించారు.

# తుమ్మడం వల్ల తలనొప్పి వస్తుందా?

## ఈ ఇంటి నివారణలు ట్రై చేయండి



వర్షాకాలంలో వాతావరణం మారుతూ ఉంటుంది. కొన్నిసార్లు తేలికపాటి చలి, కొన్నిసార్లు భారీ వర్షం.. ఇవన్నీ కలిసి శరీర రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. తేమ వాతావరణం బ్యాక్టీరియా, వైరస్లు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉంటుంది. దీని కారణంగా జలుబు, తుమ్ముల సమస్య సాధారణం అవుతుంది. అయితే, వర్షాకాలంలో కొన్నిసార్లు తరచూ తుమ్మడం వల్ల తలనొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే, దీని నుండి ఉపశమనం పొందడం కోసం చాలా మంది మందులు తీసుకుంటారు. కానీ అందుకు బదులుగా, ఈ ఇంటి నివారణలు ట్రై చేయాలని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఆ ఇంటి నివారణలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**రోజూ ఉసిరికాయ తినండి**

ఉసిరిలో విటమిన్ సి నిల్వ ఉండటమే కాకుండా యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇది సహజంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా తుమ్ముల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీరు దీన్ని పచ్చిగా తినవచ్చు లేదా రసం చేసుకుని తాగవచ్చు.

**నల్ల ఏలకులు నమలండి**

నల్ల ఏలకులు తుమ్ములకు ప్రభావవంతమైన నివారణగా ఉంటాయి. ఇందులో ముక్కు, గొంతులో చికాకును తగ్గించే శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఏలకులు నమలడం వల్ల ఉపశమనం లభిస్తుంది.


**అల్లం టీ తాగండి**

జలుబు, తుమ్ములు వంటి సమస్యలలో అల్లం వినియోగం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లం టీ తాగడం వల్ల గొంతుకు ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. అల్లంలో ఉండే యాంటీ-వైరల్ అంశాలు ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి సహాయపడతాయి.

**సోంపు, అల్లం మిశ్రమం**

వేయించిన సోంపును అల్లంతో కలిపి తినడం వల్ల తుమ్ము నుండి ఉపశమనం లభిస్తుంది. సోంపులో జలుబు, దగ్గును నయం చేసే, రోగనిరోధక శక్తిని బలోపేతం చేసే అంశాలు ఉంటాయి.

# వ్యాక్స్ చేసిన ఆపిల్ తింటున్నారేమో.. చెక్ చేసుకోండిలా!



రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదని నానుడి. ప్రస్తుత పరిస్థితులు ఈ అర్థాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. మార్కెట్లో వివిధ రకాల నోరూరించే ఆపిల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ.. చాలా వరకూ నకిలీవే అంటే నమ్మలేరు. ఆపిల్ ను మెరిసేలా చేయడానికి చాలా మంది దుకాణదారులు దానిపై మైనం పూస్తారు. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. అందుకే ఆపిల్ కొనడానికి ముందు అది నకిలీదా కాదా అని తెలుసుకోవడం ముఖ్యం.

వ్యాక్స్ చేసిన ఆపిల్ ఆరోగ్యానికి ప్రమాదకరం మైనంతో కూడిన ఆపిల్స్ తినడం వల్ల అనేక రకాల హాని జరిగే ప్రమాదం ఉంది. చాలా సార్లు ప్రమాదకరమైన రసాయనాలు కలిగిన మైనాన్ని ఆపిల్స్ పై ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. దీని వినియోగం కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తుంది.

**వ్యాక్స్ యాపిల్స్‌ను ఎలా గుర్తించాలి?**

**వేడి నీటితో శుభ్రం చేసుకోండి**

మార్కెట్ నుండి ఆపిల్ కొనుగోలు చేసిన తర్వాత వాటిని గోరువెచ్చని నీటితో శుభ్రం చేయండి. వేడి చేసిన నీటిలో ఆపిల్స్ వేసి కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. ఆపిల్ ఉపరితలంపై ఏదైనా జిడ్డు లేదా మైనపు లాంటి పొర రావడం ప్రారంభిస్తే అది వ్యాక్స్ చేసినదని అర్థం చేసుకోండి.

**కత్తితో స్క్రాప్ చేయండి**

మార్కెట్ నుంచి ఆపిల్ కొన్న తర్వాత దానిని కత్తితో తేలికగా గీకడం ద్వారా దాన్ని తనిఖీ చేయవచ్చు. దాని నుండి ఏదైనా తెల్లటి పొర రాలిపోతే అది మైనపుతో పూత పూసినదని అర్థం.

**మెరిసే ఆపిల్స్ కొనకండి**

ఆపిల్ కొనేటపుడు ఎల్లప్పుడూ దాని మెరుపును చూడండి. ఆపిల్ చాలా మెరుస్తూ ఉంటే కచ్చితంగా దానిపై రసాయన రంగు వేసి ఉంటుంది. కొన్నిసార్లు తెల్లటి మైనం కారణంగా ఆపిల్ మెరుపు పెరుగుతుంది. నిజానికి సహజ ఆపిల్ మెరుపు తేలికపాటి రంగులో ఉంటుంది.

వాసన ద్వారా నకిలీ పండ్లను గుర్తించండి

సహజ ఆపిల్‌లు తీపి వాసనను కలిగి ఉంటాయి. కానీ రసాయన పండ్లలో ఆ వాసన ఉండదు. అలాగని అసహ్యకరమైన వాసనా రాదు. అందువల్ల ఆపిల్‌ను కొనుగోలు చేసే ముందు దానిని తేలికగా వాసన చూడండి.

## రెండు గంటల పాటు నిశబ్దంగా ఉంటే..
# ఏం జరుగుతుందో తెలుసా?

నిశ్శబ్దానికి ఉన్న శక్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. మనసుకు, మనిషికి ప్రశాంతత ఇచ్చేది కేవలం నిశ్శబ్దం మాత్రమే. అయితే, సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత నిశ్శబ్దం అంటే ఓ భయంకరమైన విషయంగా మారిపోయింది. ఒక పది నిమిషాలు ఫోన్ వాడకుండా.. నిశ్శబ్దంగా ఉంటే చచ్చిపోతామేమో అన్న స్థితికి జనం వచ్చేశారు. నిశ్శబ్దం అంటే చావుతో సమానంగా చూస్తున్నారు. గంటల పాటు ఫోన్లు వాడి బ్రెయిన్ పని తీరు బాగా దెబ్బ తింటోంది. పలు రకాల మానసిక, శారీరక రోగాలు కొని తెచ్చుకుంటున్నారు.

సాధారణంగా బ్రెయిన్‌కు రెస్ట్ దొరికితే దానంతట అది సెల్ఫ్ రిపేర్ చేసుకుంటుంది. కేవలం నిద్ర మాత్రమే కాదు.. నిశ్శబ్దం కూడా బ్రెయిన్‌ను రిపేర్ చేయగలుగుతుంది. ఓ రెండు గంటల పాటు నిశ్శబ్దంగా ఉన్నారంటే మీ బుర్రకు కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కాదు. ప్రతీ రోజూ కొంత సమయం పాటు నిశ్శబ్దంగా ఉంటే బ్రెయిన్ ఆరోగ్యం మెరుగుపడుతుందని న్యూరాలజీ డాక్టర్ పవన్ ఓయిజా అంటున్నారు. అంతేకాదు.. 2013లో ఇమ్కే కిర్‌స్టే, ఆయన సహచరులు నిశ్శబ్దంపై ఓ పరిశోధన చేశారు.

నిశ్శబ్దం కారణంగా ఏకాగ్రత, సృజనాత్మకత పెరుగుతాయని, బంధాలు మెరుగుపడతాయని, ఒత్తిడి తగ్గి ఉత్పాదకత పెరుగుతుందని తేలింది. నిశ్శబ్దంగా ఉండటం వల్ల మెదడు రెస్ట్ మోడ్‌లోకి వెళ్లిపోతుంది. మెదడులోని ముఖ్యమైన భాగం హిప్పోక్యాంపస్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. న్యూరోజెనిసిస్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. కొత్త న్యూరాన్ల ఉత్పత్తి పెరుగుతుంది. అందుకే.. వీలైనంత ఎక్కువగా నిశ్శబ్దంగా ఉండి మీ బుర్రను కాపాడుకోండి. అప్పుడే మీరు కూడా బాగుంటారు.





# యుఎస్ కార్డియాలజీ కొత్త ఆవిష్కరణ

## గుండె వయస్సు తెలుసుకునే సరికొత్త టూల్

మనం సాధారణంగా మన వయసును క్యాలెండర్ ప్రకారం మాత్రమే తెలుసుకుంటాం. కానీ, మీ గుండె వయసు మాత్రం వేరుగా ఉండవచ్చు. అమెరికాలోని ప్రముఖ కార్డియాలజీ నిపుణులు ఒక కొత్త ఆన్‌లైన్ సాధనాన్ని తయారుచేశారు. ఇది మీ రక్తపోటు, కొలెస్ట్రాల్, డయాబెటిస్, ధూమపానం వంటి ఆరోగ్య అంశాలను పరిశీలించి మీ 'గుండె వయస్సు'ను అంచనా వేస్తుంది.

**గుండె వయస్సు అంటే ఏమిటి?**

గుండె వయస్సు అనేది ఒక వ్యక్తి గుండె ఎంత ఆరోగ్యంగా ఉందో సూచిస్తుంది. ఇది వారి వయస్సు కంటే పెద్దదిగా ఉంటే, వారి గుండెకు ఎక్కువ ఒత్తిడి ఉందని, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని అర్థం. ఉదాహరణకు, మీరు 50 సంవత్సరాలు ఉన్నా మీ గుండె 60 సంవత్సరాల వయసులో ఉండొచ్చు లేదా తక్కువ వయసులో ఉండొచ్చు. ఇది మీ జీవనశైలి, ఆరోగ్య అలవాట్ల మీద ఆధారపడి ఉంటుంది.

**అధ్యయనంలో ఏమి కనుగొన్నారు?**

ఈ కొత్త సాధనాన్ని అమెరికలోని 14,000 మందిపై పరీక్షించినప్పుడు, చాలా మంది గుండె వయస్సు వారి వాస్తవ వయసుకన్నా 4 నుంచి 7 సంవత్సరాలు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. అంటే వారి గుండె ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు అర్థం. నల్లజాతి పురుషుల గుండె వయస్సు సగటున వారి వయసుకంటే 8.5 సంవత్సరాలు ఎక్కువగా ఉంది. హిస్పానిక్ పురుషుల గుండె వయస్సు సగటున 7.9 సంవత్సరాలు ఎక్కువగా ఉంది. తక్కువ విద్య ఉన్నవారి గుండె వయస్సు మరింత ఎక్కువగా ఉండటం గుర్తించారు.

**మీరు గుండె వయస్సు ఎలా తెలుసుకోవాలి?**

US కార్డియాలజిస్టులు తయారు చేసిన ఉచిత ఆన్‌లైన్ సాధనంలో మీరు మీ ఆరోగ్య సమాచారాలు (రక్తపోటు, కొలెస్ట్రాల్, డయాబెటిస్, ధూమపానం వంటి వివరాలు) ఇచ్చి, మీ గుండె వయస్సును అంచనా వేయవచ్చు. ఈ సాధనం 30 నుంచి 79 ఏళ్ల మధ్య వయస్సు గల పెద్దలకు ఉపయోగపడుతుంది. ఇది కేవలం సలహా కోసం మాత్రమే ఉపయోగించాలి. ఈ సాధనంలో ఇతర ఆరోగ్య పరిస్థితులు లేదా మహిళల ప్రత్యేక పరిస్థితులు పరిగణలోకి తీసుకోలేదు. అందువల్ల పూర్తిగా డాక్టర్ పర్యవేక్షణ అవసరం.

# ఈ ఐదు ఆహారాలు యాసిడ్‌తో సమానమే!

## రోజూ తింటే లివర్ క్యాన్సర్



కాలేయం మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో చాలా సహాయపడుతుంది. కాలేయం మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది విషకారకాలను తొలగించేందుకు, గ్లైకోజెన్, విటమిన్లు, ఖనిజాల నిల్వలో సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది. పోషకాలను ప్రాసెస్ చేస్తుంది. అందుకే ఆరోగ్యంగా ఉండటానికి కాలేయాన్ని జాగ్రత్తగా కాపాడుకుకోవడం చాలా ముఖ్యం.

ఫ్యాటీ లివర్ సమస్య

సర్వసాధారణమైన తర్వాత లివర్ క్యాన్సర్ కేసులు వేగంగా పెరిగిపోతున్నాయ్. రాబోయే 20-25 సంవత్సరాలలో లివర్ క్యాన్సర్ కేసులు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం , ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 8,00,000 మందికి పైగా ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలకు లివర్ క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. దీని వలన ప్రతి సంవత్సరం 7,00,000 కంటే ఎక్కువ మంది మరణిస్తారు.

అయితే, వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారంలో అజాగ్రత్తలు కాలేయాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ రోజుల్లో, ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి అనేక కాలేయ సంబంధిత సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కాలేయ క్యాన్సర్‌కు అత్యంత సాధారణ కారణం హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్ఫెక్షన్. కానీ కొన్ని జీవనశైలి కారణాల వల్ల కొందరు ఈ వ్యాధికి కూడా బలైపోవచ్చు. ముఖ్యంగా ఈ 5 ఆహారాలు కాలేయానికి యాసిడ్ కంటే తక్కువ కాదు. వీటిని రోజూ తింటే క్యాన్సర్ కణాలు శరీరంలో శరవేగంగా వృద్ధి చెందుతాయి.

**ప్రాసెస్ చేసిన మాంసం**

ప్రాసెస్ చేసిన మాంసంలో అధిక మొత్తంలో ఇనుము, సంతృప్త కొవ్వులు ఉంటాయి. దీని కారణంగా క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. ప్రాసెస్ చేసిన మాంసం ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇది కాలేయ క్యాన్సర్‌తో నేరుగా ముడిపడి ఉంటుంది.

**మద్యం**

ఆల్కహాల్ కాలేయానికి విషంలాంటిది. దీనిని పరిమితం చేయాలి లేదా పూర్తిగా నివారించాలి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నివేదిక ప్రకారం, ఎక్కువ మొత్తంలో ఆల్కహాల్ తీసుకోవడం కూడా కాలేయంలో క్యాన్సర్ పెరుగుదలను ప్రేరేపిస్తుంది. మొదట ఫ్యాటీ లివర్ సమస్యకు కారణమై క్రమంగా క్యాన్సర్ సమస్యగా మారుతుంది.

**చక్కెర**

చక్కెర ఎక్కువగా తింటే డయాబెటిస్ మాత్రమే కాకుండా క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ఇది కాలేయ క్యాన్సర్‌తో నేరుగా సంబంధం కలిగి లేనప్పటికీ.. ఏ రూపంలోనైనా ఎక్కువ చక్కెర తినడం వల్ల సెల్యులార్ నష్టం జరుగుతుంది. ఇది కాలేయ క్యాన్సర్ కు దారితీయవచ్చు.

**జంక్ ఫుడ్స్**

జంక్ ఫుడ్స్ రోజూ తీసుకోవడం కాలేయానికి హానికరం. ఇది నాన్ ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇవి సిర్రోసిస్, ఇంకా క్యాన్సర్‌కు కారణమవ్వచ్చు.

**అధిక ఉప్పు**

అధిక ఉప్పు కాలేయ వాపు తీవ్రతరం చేస్తుంది. ప్రాసెస్ ఫుడ్స్, ఊరగాయలు, ఫాస్ట్ ఫుడ్స్ లో ఉపయోగించే టేస్టీ సాల్ట్ తరచుగా తింటూ పోతే లివర్ సమస్యలు వస్తాయి. అలాగే ధూమపానం, రెడ్ మీట్ కూడా లివర్ క్యాన్సర్ కు కారణవుతాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.



## డయాలిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**నల్గొండ జులై31( సమయం న్యూస్):**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు .అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమక్షా సమావేశానికి హాజరయ్యారు .




## జీహెచ్ఎంసి పురోగతిలో
# మీ సేవలు మరువలేనివి

- అదనపు కమిషనర్ రఘు ప్రసాద్
- పదవీ విరమణ పొందిన 18 మంది జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం

**హైదరాబాద్, జులై 31, 2025( సమయం న్యూస్).:**

జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివని అదనపు కమిషనర్ (హెల్త్ , శానిటేషన్) రఘు ప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 18 మంది అధికారులు, ఉద్యోగులకు అదనపు కమిషనర్ (హెల్త్, శానిటేషన్) రఘు ప్రసాద్, అదనపు కమిషనర్ లు వేణు గోపాల్, గీతా రాధిక, సీపీఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, పిఆర్ఓ మామిండ్ల దశరథం లతో కలిసి శాలువా, పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (హెల్త్, శానిటేషన్) రఘు ప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తి గా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు:**

చీఫ్ ఇంజనీర్ (ఎస్.ఎన్.డి.పి) ఎం. కోటేశ్వరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ డి.నరేందర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి.రవీందర్, సూపరింటెండెంట్ బి.స్వామి, గేమ్స్ ఇన్స్పెక్టర్ ఇంతైజ్ అహ్మద్, హెవి వెహికల్ డ్రైవర్ మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్ రాజ్, ఆఫీస్ సబార్డినేట్ డి.నర్సింగ్ రావు, చైన్ మెన్ ఎం.యాదయ్య, పి.హెచ్ వర్కర్ కె.ముత్తమ్మ, కామాటి జి.పెంటయ్య, కామాటన్ లు బాలమణి, యాదమ్మ, లక్ష్మీ భాయి, లక్షమ్మ, మాలీ లు కె. ఎల్లయ్య, నర్సింహ్మా. కార్యక్రమంలో అడిషనల్ ఏ.ఎం.సి లు జీవన్ కుమార్, శారద, ఉన్నత శ్రేణి సహాయకులు రోహిత్ , సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.




# భవిష్యత్తు తరాల కు వన మహోత్సవం

- రోడ్డు భావనల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ జులై 31( సమయం న్యూస్):**

భవిష్యత్తు తరాల బాగును దృష్టిలో ఉంచుకొని వనమహోత్సవం కింద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటా లని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వాతా వరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడం తప్పనిసరి అని, రానున్న తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండేందుకు చెట్లే ఆధారమని, అందువల్ల ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వనమహోత్సవం కింద జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలు వాటి కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు .వర్షాకాలం పూర్తయ్యేలోపే మొక్కలు నాటడం పూర్తిచేయాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ మండలం, వెలుగు పల్లి గ్రామానికి చెందిన రిషికేశ్ పిడుగుపాటుకు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్,



తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు కల్పిస్తాం

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు .అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమక్షా సమావేశానికి హాజరయ్యారు .

## మహిళలు ఆర్థికంగా ఎదిగి
# ఆత్మగౌరవంతో జీవించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**గంభీ రావు పేట, జూలై 31( సమయం న్యూస్).:**

మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు.ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ప్రారంభిఝచారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా చేపల మార్కెట్



- 10 లక్షలతో నిర్మాణం
- వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నా మత్స్యకారులు
- మందు బాబులకు అడ్డాగా మారిన భవనం

**జిన్నారం, జులై 30,(ప్రజాదర్బార్) :**

మండల కేంద్రమైన జిన్నారంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చేపల మార్కెట్ నిరుపయోగంగా మారింది. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం నిర్మించిన చేపల మార్కెట్ వినియోగంలో లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నీరుగారిపోయింది. పూర్తి వివరాల్లోకి వెళితే సర్వే నంబర్ 1002 లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మార్కెట్ భవనానికి 3 గుంటల భూమిని కేటాయిస్తూ 2018 లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి మత్స్య పారిశ్రామిక సహకార శాఖ నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయ డం జరిగింది. చేపల మార్కెట్ భవనాన్ని 2023 సెప్టెంబర్ 28న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం జిన్నారం మండలంలోని వివిధ గ్రామాల మత్స్యకారులు అభివృద్ధి పథంలో నడిచేందుకు, నీలి విప్లవానికి మరింత ప్రాధాన్యత కల్పించేందుకు ఈ భవన నిర్మాణం చేపట్టడం జరిగింది. ప్రారంభోత్సవమై నేటికి 22 నెలలు గడిచిన చేపల మార్కెట్ నిరుపయోగంగా ఉంది. దీంతో ఈ భవనంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నవి. మందు బాబులకు అడ్డాగా చేపల మార్కెట్ భవనం మారింది. జిన్నారంలో ప్రతి బుధవారం సంత జరగడంతో సంతలో చేపల విక్రయం జోరుగా సాగుతుంది. 10 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన చేపల మార్కెట్ భవనం మాత్రం నిరుపయోగంగా మిగిలిపోయింది.

**"సౌకర్యాలు కలిగిస్తే మార్కెట్కు తరలిస్తాం"**

ఇట్టి విషయంపై స్థానిక మత్స్యకారులను ప్రశ్నించగా భవన నిర్మాణం జరిగింది కానీ చేపల విక్రయానికి సరైన వసతులు లేవని తెలిపారు చేపల మార్కెట్ లో కరెంట్ వసతి అలాగే నీటి వసతి లేనందున అక్కడ చేపల విక్రయం నిర్వహించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధికారులు నాయకులు స్పందించి అందుబాటులోకి తీసుకొస్తే అక్కడే చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తామని స్థానిక మత్స్యకారులు తెలిపారు.



### సచివాలయంలో సీఎస్– నీతి ఆయోగ్ సీఈఓ భేటీ

తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం సచివాలయంలో నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యంతో సమావేశమయ్యారు.

- సమయం న్యూస్.హైదరాబాద్.

### ఎరువుల గోదాం తనిఖీ

**నిజామాబాద్, జూలై 31( సమయం న్యూస్):** జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మోపాల్ మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలన్నారు.



# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలి

## భవిష్యత్ లో ఏమి కావాలో పాఠశాల లోనే నిర్ణయించుకోవాలి

## విద్యార్థులకి తెలుగు, ఇంగ్లీష్ భాష లపై పట్టు సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జులై31( సమయం న్యూస్):** విద్యార్థులు ప్రతి సబ్జెక్టు ఇష్టం తో చదివి మంచి మార్కులు తెచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం సూర్యాపేట మండలం టేకుమట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో,సిబ్బందితో మాట్లాడినారు.. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, వ్యక్తులు చేసే వృత్తి ద్వారా సమాజంలో గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తును రూపొందించడానికి పాఠశాల స్థాయి నుండే కష్టపడాలని తెలిపారు. విద్యార్థులకి తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించాలని తెలిపారు. బోధనా పద్ధతులు,భాషా నైపుణ్యాలను పొందడంలో విద్యార్థుల పురోగతి సాధించాలని,విద్యార్థులు క్రమంగా మెరుగుపడుతున్నప్పటికీ, నెమ్మదిగా నేర్చుకునేవారికి అర్థం అయ్యేలా భోదించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేయాలని, వారి ప్రాథమిక జ్ఞానాన్ని బలోపేతం చేయడానికి,వారి అభ్యాస ఫలితాలను పెంచడానికి అదనపు తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు,తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ బాలకృష్ణ, ప్రధాన ఉపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధికి డ్యూటీ మీట్‌లు దోహదం

## తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్ట్



**హనుమకొండ, జులై 31 ( సమయం న్యూస్):** పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దొహదపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్ట, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్, ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరగన్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్క్వాడ్, ప్రోపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్బంగా ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిథి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నాని. మీరందరిపై నమ్మకం వుంది. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేఖ్ సలీమా, రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జులై31( సమయం న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీవో, తహసీల్దార్లతో సమీక్షించిన కలెక్టర్ హనుమకొండ : భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఆన్లైన్ చేసిన వెంటనే దరఖాస్తుదారులకు నోటీసులు జారీ అనంతరం విచారణ చేసి వాటి పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీవో, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, ఇంకా ఎన్ని చేయాల్సి ఉన్నది, ఆన్లైన్ చేసిన దరఖాస్తులలో పరిష్కారం ఇప్పటి వరకు ఎన్నెన్ని పరిష్కరిస్తారని తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాలలో అదనపు సిబ్బందిని కేటాయించడం జరిగిందని, కాబట్టి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అవసరమైన చోట్లా ఇంకా అదనపు సిబ్బందిని తహసీల్దార్ కార్యాలయాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గౌరవెల్లి ప్రాజెక్ట్ కు భూసేకరణ, పరిహారం చెల్లింపు గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలి

## పి.ప్రావిణ్య జిల్లా కలెక్టర్

## కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం



**సంగారెడ్డి జులై31(సమయం న్యూస్):** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని నిర్ణీత వ్యవధిలోగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ (డిపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కన్వీనర్ గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రూ. 28 లక్షల సబ్సిడీ కి డిపిసి ఆమోదం తెలిపింది. ఈ వర్గాలకు చెందిన యువత పరిశ్రమల స్థాపనలో ముందుండాలని ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రా మెటీరియల్స్ సరఫరా, భూ కమతాల మంజూరు,విద్యుత్ కనెక్షన్లు అనుమతుల కోసం దరఖాస్తు చేసిన పరిశ్రమల విషయమే సమావేశంలో చేర్చించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పూర్తి చేసిన ఫైళ్లను త్వరితగతిన ఆయా శాఖల అధికారులు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు . ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ... టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే పక్రియను పరదర్శికంగా జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పిసిబి), హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ శాఖ విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తడి పొడి చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోలోనే వేయండి

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన బొల్లారం మున్సిపల్ కమిషనర్

**పటాన్ చెరు(జిన్నారం), జులై 31:** తడి చెత్త, పొడి చెత్త లను వేరుచేసి స్వచ్ ఆటోలోనే చెత్త వేయాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి కిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, 60వ రోజున గురువారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి కాలనీలలోకి వస్తున్న స్వచ్ ఆటోలలోనే చెత్త వేయాలని సూచించారు. స్వచ్ ఆటో డ్రైవర్ల పనితీరును పరిశీలించారు. మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ ద్వారా చేపడుతున్న భువన్ సర్వే జియో ట్యాగింగ్ సర్వే పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, రెవెన్యూ ఆఫీసర్, మేనేజర్, వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం తండాలో ఘనంగా తీజ్ వేడుకలు



**శివంపేట్ జులై 31 (సమయం న్యూస్ ) :** శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంతాండాలో గిరిజన (,బంజారా)సోదరీమణులు ఎంతో భక్తి శ్రద్ధలతో 9 రోజులు తీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చివరి రోజున సాంప్రదాయ నృత్యాలు చేస్తూ తీజ్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ చిలుముల సుహాసుని రెడ్డి, మెదక్ జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్, మాజీ సర్పంచ్ సోని రవి నాయక్,రాజేందర్, నరేష్, సురేష్ మన్నే శ్రీనివాస్, మహేష్, రవి ,వెంకటేష్ , గిరిజన సోదర సోదరీమణులు తదితరులు తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## - 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు(రామచంద్రపురం), జులై 31(సమయం న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీకి చెందిన బిక్షపతి గత కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందజేశారు.





## వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి పరికరాలు పంపిణీ

**పెద్దపల్లి జూలై 31( సమయం న్యూస్):** ఈ రోజు ప్రాథమిక విద్యను అభ్యసించుచున్న 10 మంది వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి పరికరాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి గారు అందచేశారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి గారి ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము లో ఆరోగ్య శాఖ గుర్తించిన వినికిడి లోపం గల విద్యార్థులను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అలీమ్ కో ట్రస్ట్ నందు వినికిడి పరీక్షలు నిర్వహించి, వినికిడి పరికరాలను అలీమ్ కో ట్రస్ట్ వారు పంపడం జరిగినది. తదనంతరం ఆర్.బి.ఎస్.కె. వైద్యాధికారులకు మరియు సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి గారు మాట్లాడుతూ సమయపాలన పాటించాలి, మీ టూర్ షెడ్యూల్ ప్రకారంగా అంగన్ వాడి మరియు పాఠశాలలకు వచ్చే తేదిలను నెల రోజుల ముందు వారికి తెలియచేయాలి మరియు ఉదయం పాఠశాలలో విద్యార్థులతో సీజనల్ లో వచ్చే వ్యాధుల గురించి వాటి జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని, సాయంత్రం వరకు ఉండి హాజరును నమోదు చేయాలి అని అన్నారు. పాఠశాలల్లో వంటగదిని పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని, వంటగది లో పనిచేసే సిబ్బందికి పరిశుభ్రత పాటించే విధంగా తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ప్రతి వంటగది సమీపంలో ఒక మునగ చెట్టు మరియు కరివేపాకు చెట్టును పెంచి వాటి ఆకులను వండే కూరలలో వేయాలని, దాని వలన పిల్లలలో విటమిన్ %-% ఏ అందుతుందని వంట వండే వారికి తెలియచేయాలని అన్నారు. గుర్తించబడిన పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదల లోపాలు, విటమిన్ లోపాలతో మరియు వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ట్రీట్ మెంట్ మరియు సమయానుసారంగా ఫాలో అప్ చేసుకోవాలని ఆదేశించారు. అలాగే డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సిబ్బంది కూడా సాయంత్రం వరకు ఉండి రిఫరల్ వచ్చినటువంటి కేసులకు ట్రీట్ మెంట్ చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఆర్బిఎస్కె ప్రోగ్రామ్ అధికారి కిరణ్‌కుమార్, ఆర్బిఎస్కె వైద్యాధికారులు, సిబ్బంది మరియు శ్రీమతి స్వర్ణలత, ఫీల్డ్ రిలేషన్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ రమేష్‌కుమార్ అంకితభావంతో పని చేశారు

**సమాచార శాఖ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకపోవటంలో డిపిఆర్ఓలదే కీలకపాత్ర**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్య పేట, జూలై31( సమయం న్యూస్):** డిపిఆర్ఓగా విధులు నిర్వహించిన రమేష్ కుమార్ అంకిత భావంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి సమాచారం ప్రజలకి చేరే విధంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డి పి ఆర్ ఓ పదవి విరమణ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అధికారులు మంచి బృందంగా ఏర్పడి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లెందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డి పి ఆర్ ఓ గా విధులు నిర్వహించిన రమేష్ జిల్లాలో మంత్రుల కార్యక్రమాలు ప్రింట్ %ఆ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులని సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. బయట తినబండారాలు తినకుండా ఇంటి ఆహారం మాత్రమే తీసుకొని ఆరోగ్యంపై చాలా శ్రద్ధ తీసుకునేవారని తెలిపారు. తదుపరి జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. సమాచార శాఖ 4 వ ఎస్టేట్ గా అడ్వాన్స్ టెక్నాలజీ ని ఉపయోగించుకుంటు సమాజానికి దిశ నిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ డి పి ఆర్ ఓ గా జిల్లాలో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని మంత్రుల కార్యక్రమాలు, ముఖ్యమైన సమావేశాలు రాత్రి ఆలస్యం అయినా మీడియా మిత్రులను సమన్వయము చేసుకుంటూ అన్ని పేపర్ లో వచ్చే విధంగా కృషి చేసేవారని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఐ %ఆ% పి ఆర్ శాఖ లో వివిధ హోదాలో విధులు నిర్వహించేందుకు కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు. పదవి విరమణ పొందిన డిపిఆర్ఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ 1996 జనవరి 19న ఐ&పిఆర్ శాఖ విధుల్లో చేరినానని కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి, వివిధ హోదాలలో విధులు నిర్వహించి సూర్యాపేట కి 5 సెప్టెంబర్ 2022 న అదనపు పౌర సంబంధాల అధికారిగా విధుల్లో చేరినారని 18 కలెక్టర్ ల వద్ద పని చేసానని ఇంత మంచిగా జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తున్న యువ కలెక్టర్ ని ఎక్కడ చూడలేదని అలాగే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రాంబాబు లక్ష్మణుల సమన్వయము చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అలాగే జిల్లా అధికారులు కూడా మంచిగా పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఓ సతీష్ కుమార్, సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

- **ఉద్యోగులను, అధికారులను జిల్లా కలెక్టర్ వేధించలేదు**

**బాన్సువాడ జూలై31(సమయం న్యూస్):** బాన్సువాడ పట్టణ కేంద్రంలోనితన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలం, నసురుల్లాబాద్,బీర్కూర్ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 99 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి గారు, ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల శ్రీనివాస్ గారు, మరియు బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు.



# పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారించండి

**పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**బాన్సువాడ జూలై 31(సమయం న్యూస్):** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులతో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు సమావేశంలో వార్డు అధికారులతో మాట్లాడుతూ వార్డులలో డ్రైనేజీ వ్యవస్థలను క్రమం తప్పకుండా శుభ్రపరచడం చాలా ముఖ్యం. ఇది మురికి, వ్యర్థాలు మరియు ఇతర అడ్డంకులు పేరుకుపోకుండా నిరోధిస్తుంది తద్వారా అధిక వర్షపాతం ద్వారా వచ్చే నీరు సాఫీగా ప్రవహించేలా చేస్తుంది. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొనే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోండి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ కమిషనర్,వార్డు అధికారులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత

# టిఎస్ఎస్ కళాకారులదే



**జిల్లా పౌర సంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్**

**మహబూబాబాద్, జూలై 31 (సమయం న్యూస్):** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్‌తో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుతర బాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపుల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు. జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారధులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,జలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, దప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కి యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌పై ఫోకస్ పెట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాల పల్లి జూలై 31( సమయం న్యూస్):** విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ పై ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు, పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ మనోజ్.. మల్టీ టాలెంటెడ్

- వైద్యుడిగా, క్రీడాకారుడిగా రాణింపు
- ఫెన్సింగ్‌లో జాతీయస్థాయిలో ప్రతిభ
- అప్పుడే క్రికెట్ లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- వైద్యుడిగా ఉత్తమ సేవలకు పురస్కారాలు

ఒక వ్యక్తి ఒక రంగంలో రాణిస్తే టాలెంటెడ్ అని ప్రశంసిస్తాం. మరి.. మూడు రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిస్తే.. కచ్చితంగా మల్టీ టాలెంటెడ్ అని పొగుడుతాం. అలాంటి పొగడ్తలకు అర్హుడే డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి. క్రికెటర్ గా, ఫెన్సింగ్ క్రీడాకారుడిగా, వైద్యుడిగా.. ఇలా విభిన్న రంగాల్లో తన ప్రతిభను చాటుతున్నారు. ఫెన్సింగ్ లో జాతీయ స్థాయిలో పోటీ పడి, అనేక విజయాలు సాధించగా, రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రికెటర్ గా మెరిశారు. రెండు రకాల పోటీల్లోనూ ఒకే ఏడాది విజయాలు సాధించడం విశేషం. ఇప్పుడు హైదరాబాద్ లోని ముషీరాబాద్ యుపిహెచ్‌సీలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

- మన్నె సురేష్









## ఫెన్సింగ్ లో పతకాల పంట

డాక్టర్ మనోజ్ రెడ్డి ఫెన్సింగ్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననారు. 2003లో పంజాబ్ లోని పటియాలలో జరిగిన 13వ సీనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో ఏపీ తరఫున బరిలో దిగారు. కాంస్య పతకాన్ని సాధించారు. అంతకుముందు 2002లో పుణేలో జరిగిన జాతీయ సీనియర్ ఫెన్సింగ్ పోటీల్లో, ఫిరోజ్ పూర్ లో జరిగిన జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లోనూ రాష్ట్రం తరఫున పోటీపడ్డారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం, జట్టు విభాగంలో మరో స్వర్ణంతో హైదరాబాద్ జిల్లా కీర్తిని నిలబెట్టారు.

## క్రికెటర్ గానూ రాణింపు

ఓవైపు ఫెన్సింగ్ లో రాణిస్తూనే క్రికెట్ లోనూ సత్తా చాటడం మనోజ్ ప్రత్యేకత. 2002లో అటు జాతీయ సీనియర్ ఫెన్సింగ్ పోటీల్లో, జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్ లో ఉమ్మడి ఏపీ తరఫున పాల్గొంటూనే.. క్రికెటర్ గా సికే నాయుడు టోర్నమెంట్ హైదరాబాద్ జిల్లా జట్టు వైస్ కెప్టెన్ గా ఎంపికయ్యారు. ఆ టోర్నీలో మంచి ప్రతిభ చూపారు. 2004లో జరిగిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ టోర్నీలో ఉస్మానియా మెడికల్ కాలేజీ క్రికెట్ జట్టు తరఫున ఆడి 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచారు.



## వైద్యుడిగా అవార్డులు

మనోజ్ రెడ్డి ఉస్మానియాలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో మొదట సేవలందించారు. ఆయన అంకితభావంతో చేసిన పనికి గుర్తింపుగా 2017, 2022, 2023, 2024లలో 'ఉత్తమ వైద్యాధికారి అవార్డు'అందుకున్నారు. ఈ ఏడాది జూలై 5న, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. క్రీడాకారుడిగా రాణించి, ఇప్పుడు వైద్యుడిగా ఉత్తమ సేవలు అందిస్తూ అవార్డులు సాధించిన మనోజ్ రెడ్డి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు. ఆయన జీవిత ప్రయాణం, అందరికీ ప్రేరణ కలిగించేలా ఉన్నదని ప్రశంసలు కురుస్తున్నాయి.



## అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు :** పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు అమరేందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

- రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనకి.
- అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్

**రాయపోల్,జూలై31,**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామార%శీ% లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇటుక ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారని, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వం అందరికీ విడతల వారీగా డబ్బులు జమ చేస్తుందన్నారు.లెంటల్ లెవల్ నిర్మాణం రాగానే రెండో విడత బిల్లులు చెల్లించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు రాయపోల్ ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా లేదా రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, తాసిల్దారు కృష్ణమోహన్, ఎం పి ఓ శ్రీనివాసరావు, ఎఈ అస్నుద్దీన్, ఆర్ఐ రాజమల్లు, వివిధ గ్రామాల సెక్రటరీలు పరమేశ్వర,విజయ్,మాధవి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్,జూలై 30:** బీరాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాకలి అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దెల రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి,రూ 2500 లు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట నిలం హరి బాబు తదితరులు ఉన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు.

రాయపోల్ ఎస్ఐ మానస



**రాయపోల్,జూలై 31:** మండలం లో ఎవ్వరైన,ఎక్కడైనా బడి ఈడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రాయపోలు ఎస్సై మానస హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా గురువారం రాయ-పోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామములో గల ప్రీమియం చిక్ ఫీడ్ సంస్థ యందు జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పాతూరు జ్యోతి తో కలిసి తనిఖీ నిర్వహించగా అందులో పని చేస్తున్న ఐదుగురు బాలకార్మికులను విముక్తి కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మానస మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బాల బాలికలను పనుల్లో పెట్టుకుని వెట్టిచాకిరి చేయిస్తే కేసులు నమోదు చేసి, జరినామా విధిస్తామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రీమియం చెక్ ఫీడ్ సంస్థ యజమానులు అయిన సత్యేంద్ర కుమార్ , సమాధాన్ తాత్యాబు లపై అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పాతూరి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మానస పేర్కొన్నారు.



# కేకేఆర్ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?

ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది.ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు, కేకేఆర్ తమ హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను కూడా తొలగించింది. ఒకప్పుడు ఈ జట్టు బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసిన భరత్ అరుణ్ కూడా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారారు. ప్రస్తుతం కేకేఆర్ ఎలాగైనా కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి టీమ్ బ్యాలెన్స్‌ను సెట్ చేసుకోవాలని చూస్తోంది. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను రిలీజ్ చేస్తుందా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.

## ఒలింపిక్స్ 2028-క్రికెట్ పోటీల నుంచి
# పాకిస్తాన్, న్యూజిలాండ్ ఔట్!

2028 లాస్‌ఏంజిలెస్‌లో జరగనున్న ఒలింపిక్ క్రీడల్లో పాకిస్థాన్‌కు గట్టి షాక్




తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 128 సంవత్సరాల తర్వాత విశ్వక్రీడల్లో క్రికెట్ తిరిగి వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ పట్టేయాలని భారత్ సహా అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడే పలు టాప్ దేశాలు ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్, న్యూజిలాండ్‌కు భారీ షాక్ తగిలే ఛాన్స్ ఉంది. ఈ రెండు జట్లు 2028 ఒలిపింక్స్?కు అర్హత సాధించవు అని ప్రచారం సాగుతోంది.అయితే విశ్వక్రీడల్లో పురుష, మహిళల క్రికెట్ జట్ల పోటీలు ఉండనున్నాయి. ఆరు చొప్పున జట్లు టీ20 ఫార్మాట్‌లో పోటీ పడుతాయని ఒలింపిక్స్ కమిటీ ఇప్పటికే ప్రకటన చేసింది. అయితే పోటీలో పాల్గొనే ఆ ఆరు జట్లు ఏవో మాత్రం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధికారికంగా ఇప్పటిదాకా ప్రకటించలేదు. అలాగే 2028లో ఒలింపిక్స్‌కు క్వాలిఫికేషన్ ప్రక్రియను కూడా ఇంకా నిర్ణయించలేదు. దీంతో 128 ఏళ్ల తర్వాత క్రికెట్ వచ్చేసిందని సంతోషించినా, ఏయే జట్లు అర్హత సాధిస్తాయోనని స్పష్టత లేక అభిమానులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా సింగపూర్ వేదికగా ICC వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియను ఖరారు చేసినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆ నివేదిక ప్రకారం న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు పురుషుల విభాగంలో పాల్గొనే అవకాశం లేనట్లు సమాచారం. ఈ పోటీల ఎంపికకు ఐసీసీ ప్రాంతీయత అర్హత విధానాన్ని అవలంభించాలని భివిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా ఇలా ఐదు ఖండాల నుండి ఒక్కొక్క జట్టునే ఒలింపిక్స్‌లో ఉంచాలని ఐసీసీ ప్రతిపాదించిందట! ఈ ప్రక్రియ ప్రకారం ప్రస్తుత T20 ర్యాంకింగ్ ఆధారంగా ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, యూరప్ నుంచి గ్రేట్ బ్రిటన్, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా జట్లు ఆయా ఖండాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే ఈ పోటీలకు అమెరికా ఆతిథ్యం ఇస్తుండంతో ఆ జట్టు నేరుగా అర్హత సాధిస్తుంది. వెస్టిండీస్ ఆరో జట్టుగా అర్హత సాధించవచ్చు. కానీ దాని ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇక వచ్చే ఏడాది T20 ప్రపంచ కప్ తర్వాత మహిళా జట్లను అధికారికంగా ప్రకటిస్తారు.టీమ్స్ క్వాలిఫికేషన్‌కు ఇదే ప్రక్రియ ఫైనలైజ్ అయితే పెద్ద జట్లు న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక 2028 ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించలేవు. ఎందుకంటే T20 ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్ వెనుక ఉంది. ఆసియా నుంచి భారత్? అగ్రస్థానంలో ఉండగా పాకిస్థాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ వంటి జట్లు ఒలింపిక్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోతాయి. అయితే ఈ అర్హత ప్రక్రియ ప్రతిపాదనకు పాకిస్థాన్, న్యూజిలాండ్ అసంతృప్తిని వ్యక్తం చేశాయట. మరి ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియా ఎలా ఉంటుందో? ఏయే జట్లు అర్హత సాధిస్తాయో చూడాలి!

# విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా



ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 3-1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2-2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. సిరీస్ లో 17 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా దూరమయ్యాడు. గత మ్యాచ్ లో తను భారీ సెంచరీ (140) కూడా చేశాడు. అలాగే ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే తన భిన్న వ్యూహాలతో టీమ్ ను నడిపించాడు. అలాంటి ఆటగాడు దూరం కావడంతో ఇంగ్లాండ్ వెనుకంజలో నిలిచింది. ఇక భీకర పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గాయం కారణంగా దూరమయ్యాడు. నాలుగో టెస్టులో ఆడిన లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ లను కూడా తప్పించారు. ఈ నలుగురి స్థానంలో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జేమీ ఒవర్టన్, గస్ అట్కిన్సన్ లు ఆడుతున్నారు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్ గా ఒల్లీ పోప్ బరిలోకి దిగుతున్నాడు. పిచ్ పై గ్రాస్ ఎక్కువగా ఉంది. దీంతో నలుగురు జెన్యూన్ పేసర్లతో బరిలోకి దిగుతోంది.

స్పెషలిస్టు పేసర్ గా లేకుండానే ఆడుతోంది.గత మ్యాచ్ లో ప్రత్యర్థికి 311 పరుగుల ఆధిక్యం సమర్పించుకుని, 0-2తో నిలిచిన దశలో అద్భుతంగా పోరాడి ఆ మ్యాచ్ ను డ్రాగా ముగించింది. శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలతో అదరగొట్టారు. అలాగే కేఎల్ రాహుల్ 90 పరుగులతో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో గతానికి భిన్నంగా పేస్ వికెట్ ను రూపొందించారు. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ ఎలా ఆడుతుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చివరి సారి ఇక్కడ ఆడినప్పుడు భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఈ మ్యాచ్ లో సత్తా చాటాలని ఇండియా భావిస్తోంది.

# ప్రో కబడ్డీ లీగ్‌కు రంగం సిద్ధం



ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.



# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు


పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు.సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు.మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ఐష్ట్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

**విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా**

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది.

గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయా రు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి ర-ుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన పభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుం టుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.





# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

## నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు- హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు- చెప్పింది.





## పరమ్ సుందరికి పాజిటివ్ బజ్...

బాలీవుడ్ సినిమాలు మళ్లీ గాడిన పడుతున్నట్లు అనిపిస్తుంది. ఇటీవలే యంగ్ స్టార్స్ నటించిన 'సయ్యారా' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూనే ఉంది. లాంగ్ రన్‌లో ఆ సినిమా ఏకంగా రూ.500 కోట్లను క్రాస్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో ముందు ముందు బాలీవుడ్‌లో మరిన్ని రొమాంటిక్ లవ్ స్టోరీ సినిమాలు, రొమాంటిక్ కామెడీ డ్రామా సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అవి మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆ క్రమంలోనే రాబోతున్న మరో రొమాంటిక్ కామెడీ డ్రామా మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించగా దినేష్ విజన్ నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 29న భారీ ఎత్తున విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బాలీవుడ్ యంగ్ స్టార్ సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ పరమ్ సుందరి సినిమా ఎక్కువ శాతం సౌత్ ఇండియాలో షూట్ చేశారు. అంతే కాకుండా కథ కూడా సౌత్ ఇండియాకు సంబంధించింది అనే వార్తలు వస్తున్నాయి. కనుక బాలీవుడ్‌లోనే కాకుండా ఈ సినిమాను సౌత్ భాషల్లోనూ విడుదల చేస్తే బాగుంటుంది అనే చర్చ నడుస్తోంది. ఇటీవల విడుదలైన పరదేశియా.. అనే పాటకు మంచి స్పందన వచ్చింది. చూడచక్కని విజువల్స్ తో పాటు హీరో సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ లుక్ ఆకట్టుకున్నాయి. సినిమాపై ఇప్పటికే ఉన్న పాజిటివ్ బజ్‌ను ఈ పాట ఖచ్చితంగా పెంచింది అనడంలో సందేహం లేదు. ఈపాటలో సిద్దార్థ్ మల్హోత్ర లుక్ గురించి ప్రస్తుతం బాలీవుడ్ సర్కిల్స్‌లో ప్రముఖంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సినిమా హైప్ పెరిగింది.

# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**